జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

సోమవారం | 20 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 6



## నేడు ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం ఐటీడీఏ ఏటూరునాగారంలో

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ఏటూరు నాగారం ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో సోమ వారం ప్రజా వాణి – గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 20వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి

మిగతా 2 లో...



# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి

- నిర్లక్ష్యం,బాధ్యతారాహిత్యం వల్లే పెరుగుతున్న ప్రమాదాలు
- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్య స్థానానికి చేరుకోండి
- రెవెన్యూ,హౌసింగ్, సమాచార,పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- రోడ్డు భద్రత అందరి బాధ్యత
- మితిమీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు
- అతివేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయద్దు
- పంచాయతీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)** నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో మంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార,పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం ములుగు జిల్లాలోని ఇంచర్ల గ్రామ శివారులో ఉన్న ఎంఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో భాగంగా ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్లను అందించి బైక్ ర్యాలీని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి సీతక్కతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వేదికపై అందరితో కలిసి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై, అవగాహన

మిగతా 2 లో...

## మైనర్ బాలికకు మాయమాటలు.. నగదు, బంగారంతో ఉడాయించిన విద్యార్థులు

2 లో...




## అక్రిడిటేషన్ కమిటీలో ఐదుగురికి అవకాశం



- ఐజేయూ నుంచి గరిష్ఠ ప్రాతినిధ్యం
- సభ్యులకు అభినందనలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా అక్రిడిటేషన్ కమిటీని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రకటించారు. కమిటీ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనుండగా, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నుంచి ఐదుగురిని సభ్యులుగా నియమించారు. ఐజేయూ తరఫున గడ్డం కేశవమూర్తి ఎంపికయ్యారు.

ఇక బిగ్ మీడియా నుంచి కంకణాల సంతోష్, మీడియం డెయిలీ నుంచి నల్లాల బుచ్చిరెడ్డి, చిన్న పత్రికల విభాగం నుంచి గాడిపెల్లి మధు, వీడియో జర్నలిస్టుగా బోళ్ల అమర్ సభ్యులుగా చోటు దక్కించుకున్నారు. అదనంగా ఇతర యూనియన్‌ల నుంచి నలుగురు ప్రతినిధులు, డీపీఆర్‌ఓ, ఆర్టీసీ, సౌత్ సెంట్రల్ రైల్వే శాఖల అధికారులు కమిటీలో సభ్యులుగా ఉండనున్నారు.ఐజేయూ నుంచి గరిష్ఠంగా ఐదుగురికి అవకాశం కల్పించడంపై సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులుగా ఎంపికైన వారందరికీ అభినందనలు తెలిపారు.

# మైనర్ బాలికకు మాయమాటలు..

## నగదు, బంగారంతో ఉడాయించిన విద్యార్థులు

- ఇద్దరు ఇంటర్ విద్యార్థులపై కేసు నమోదు




**చెన్నారావుపేట ఏప్రిల్ 18 (ప్రజా జ్యోతి)** ప్రేమ పేరుతో ఓ మైనర్ బాలికను నమ్మించి, ఇంట్లోని నగదు, బంగారంతో ఉడాయించిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులపై చెన్నారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రాజేష్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఒక తండాకు చెందిన మైనర్ బాలిక (8వ తరగతి) నివాసానికి, ఈ నెల 12వ తేదీన పక్క గ్రామానికి చెందిన ఇద్దరు ఇంటర్ విద్యార్థులు వెళ్లారు. వారిలో ఒక విద్యార్థి సదరు బాలికకు నిన్ను ప్రేమిస్తున్నాను.. పెళ్లి చేసుకుంటాను అంటూ మాయమాటలు చెప్పి నమ్మించాడు.బాలికను మాటల్లో పెట్టి, ఆమె ఇంట్లో ఉన్న రూ. 3 లక్షల విలువైన 2 తులాల బంగారు గొలుసుతో పాటు రూ. 50వేల నగదును దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యారు. బాధితురాలు జరిగిన విషయాన్ని గమనించి ఫిర్యాదు చేయడంతో నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

# నేడు ప్రజావాణి - గిరివాణి కార్యక్రమం ఐటీడీఏ ఏటూరునాగారంలో

(మొదటి పేజీ తరువాయి...)

(గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# మహిళా బిల్లుపై బీజేపీది మొసలి కన్నీరు

- డీలిమిటేషన్ పేరిట మహిళా లోకాన్ని వంచించడం తగదు
- పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్



**రఘునాథపల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఎన్నికల గారడీ మాత్రమేనని జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్ మండిపడ్డారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ..దేశాన్ని తప్పుదోవ పట్టించేలా ఈ బిల్లును డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) మరియు జనాభా గణనతో ముడిపెట్టడం వెనుక బీజేపీ కుట్రపూరిత రాజకీయం దాగి ఉందని ఆమె విమర్శించారు. 2023లో ఆమోదించి ఇప్పుడెందుకు అమలు చేయడం లేదు? నిజంగానే బీజేపీకి మహిళా సాధికారతపై చిత్తశుద్ధి ఉంటే, 2023లో పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందిన వెంటనే దానిని ఎందుకు అమలు చేయలేదని ఆమె నిలదీశారు. 'నారీ శక్తి' అంటూ గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, అమలు దగ్గరకు వచ్చేసరికి జనాభా గణన జరగాలని, ఆ తర్వాత డీలిమిటేషన్ కావాలని కొర్రీలు పెట్టడం మహిళలను మోసం చేయడమే. ప్రస్తుతం ఉన్న స్థానాల్లోనే వెంటనే 33% రిజర్వేషన్లు అమలు చేయడానికి ఏ చట్టం అడ్డువస్తోంది? ఎవరు వద్దన్నారు? డీలిమిటేషన్ సాకుతో ఈ చట్టాన్ని 2029 లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు వాయిదా వేయాలని చూడటం బీజేపీ ద్వంద్వ నీతికి నిదర్శనం. మహిళా బిల్లుకు, డీలిమిటేషన్ కు ఉన్న అహేతుకమైన లంకెను ప్రజలందరూ గమనిస్తున్నారని, దక్షిణ భారత్ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా బీజేపీ పన్నుతున్న ఈ కుతంత్రాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. తక్షణమే ఎటువంటి నిబంధనలు లేకుండా, ప్రస్తుతం ఉన్న స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్వీయ నియంత్రణ తప్పనిసరి





(మొదటి పేజీ తరువాయి...)

కల్పించేలా చేస్తున్నామని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్క వాహనదారుడు తూచా తప్పకుండా పాటించాలని, సురక్షిత ప్రయాణం కుటుంబాలకు సంతోషాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని,డ్రైవింగ్ చేయడంలో నిర్లక్షం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు.పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమేనని,ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని,మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉందనే విషయాన్ని గుర్తు చేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియ జేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..అతి వేగంతో కుటుంబాలను అగాధంలోకి తోయద్దని,మితి మీరిన వేగం వద్దు సురక్షిత ప్రయాణం ముద్దు అని పేర్కొన్నారు.కుటుంబంలో సంపాదించే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని ప్రతి ఒక్క వాహనదారుడు గుర్తు చేసుకుంటూ క్షేమంగా ప్రయాణించాలని కోరారు. స్వీయ రక్షణ భద్రత నియమాలు పాటిస్తూ గమ్యస్థానాలను చేరాలని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా మీ కుటుంబాలతో పాటు అవతలి వ్యక్తి కుటుంబాలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందనే విషయాన్ని అవగతం చేసుకొని పూర్తిగా మద్యపాన డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్ టేక్ చేసే సమయంలో కచ్చితంగా కుడి వైపు నుండి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశ వ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. టూవీలర్ నడిపి వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎవరు కూడా రాష్ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ,పంచాయతీ రాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఒకరి మృతి



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 19** గణపురం మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన రత్నం ఎల్లయ్య (69) శుక్రవారం వడదెబ్బతో మృతి చెందాడు. వంట చెరుకు కోసం ఎండ సమయం లో వెళ్లిన ఎల్లయ్య పరదెబ్బకు గురయ్యాడు అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన కుటుంబ సభ్యులు ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఎంజీఎం లో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు మృతుడు ఎల్లయ్యకు భార్య, ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. నిరుపేద ఎల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్, వార్డ్ మెంబర్ దేవేందర్ గౌడ సంఘం అధ్యక్షుడు నారగాని ఎల్లా స్వామి గౌడ్, బేతి రవీందర్ రెడ్డి బాపాని రాజయ్య లు విజ్ఞప్తి చేశారు.

# రఘునాథపల్లిలో దొంగల బీభత్సం

- -మళ్లీ దొంగలు పడుతున్నారు. భయాందోళన ప్రజలు. నాలుగు తులాలు బంగారం. 50తులాల వెండి చోరీ.



**రఘునాథ్ పల్లి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారిని అనుకొని ఉన్న జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామ శివారు కురుమ గూడెం శనివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఎండాకాలం కావడంతో మాల మల్లేష్ రాత్రి సమయంలో బిల్డింగ్ పైన పండుకున్నారు. ఇదే అదనుగా భావించిన దొంగలు ఇంట్లో చొరబడి. నాలుగు తులాల బంగారం. పదివేల రూపాయలు నగదు.., 50తులాల వెండి దొంగలు ఎత్తుకెళ్లారు.

**భయం భయంగా జనం** వరుసగా దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# కేబుల్ ఆపరేటర్ అదృశ్యం



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రమైన చెన్నారావుపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గోపు శ్రీనివాస్ రెడ్డి స్థానికంగా డిసి కేబుల్ నెట్ వర్క్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో బయటకు వెళ్లి వస్తాను అని ఇంట్లో చెప్పి వెళ్లిన ఆయన రాత్రి ఎంతకీ తిరిగి రాలేదు.ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు రాత్రంతా గ్రామంలోనూ, చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ, బంధువుల ఇళ్లలోనూ గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. శ్రీనివాస్ రెడ్డి ఆచూకీ లభించకపోవడంతో శనివారం ఆయన భార్య గోపు మని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై రాజేష్ రెడ్డి వెల్లడించారు.

# పుట్టపాక కుమారస్వామి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

- -సంతాపాన్ని వ్యక్తపరచిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు పుట్టపాక కుమారస్వామి మృతి పట్ల తీవ్ర సంతాపన్ని వ్యక్తంచేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట మున్సిపాలిటీ సర్వపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి గుండెపోటుతో అకాల మరణం చెందడం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటుగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పనిచేశారు.పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమించారు వారి సేవలు ఎప్పటికీ మరువలేనివిగా తెలిపారు.వారి మరణం పట్ల వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భవిష్యత్తులో వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# ఘనంగా పరశురామ జయంతి ఉత్సవాలు నిర్వహణ





**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** పరశురామ్ దళ్ ఆధ్వర్యంలో పరశురామ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీ మహావిష్ణువు ఆరో అవతారంగా ప్రసిద్ధి చెందిన పరశురాముడు మహా పాండిత్యం, మాతృభక్తి, ధర్మనిష్ఠలకు ప్రతీకగా నిలిచిన మహానుభావుడని వక్తలు తెలిపారు. రేణుక ఎల్లమ్మ తల్లి, జమదగ్ని మహర్షుల పుత్రుడైన ఆయన అనేక విద్యలను అభ్యసించి, గురువుగా ఎన్నో మందికి బోధించినట్లు పేర్కొన్నారు.పురాణాల ప్రకారం వైశాఖ శుద్ధ తదియ నాడు అవతరించిన పరశురాముడు సప్త చిరంజీవుల్లో ఒకడిగా ప్రసిద్ధి చెందాడు.భవిష్యత్తులో కల్కి అవతారానికి గురువుగా వ్యవహరించనున్నాడని విశ్వాసం. పరశురాముడు క్షత్రియుల అధర్మాన్ని నిర్మూలించి, చివరికి గెలిచిన భూములను కశ్యప మహర్షికి దానం చేసినట్లు వివరించారు.కేరళ ప్రాంతం సముద్రం నుండి వెలికి తీయబడిందన్న విశ్వాసం కూడా పరశురాముడితో అనుసంధానమై ఉంది.అలాగే శబరిమల అయ్యప్ప సహా అనేక ధర్మశాస్త్ర ఆలయాలను ఆయన నిర్మించాడని భక్తులు నమ్ముతారు. కర్ణాటక పశ్చిమ కనుమలలో ఉన్న ఉడిపి, కొల్లూర, గోకర్ణ, సుబ్రహ్మణ్య, శంకరనారాయణ, కుంబాసి, కోటేశ్వర వంటి క్షేత్రాలను పరశురామ క్షేత్రాలుగా పరిగణిస్తారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు దేవర విష్ణువర్ధన్ రెడ్డి, తోట పవన్ కుమార్, మోతుకూరి రామేశ్వరరావు, వల్లూరి పవన్ కుమార్, గంగు ఉపేంద్ర శర్మ, గంగు మణికంఠ శర్మ, మాడిశెట్టి చంద్రశేఖర్, శ్రీనివాస్, భక్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.మహిళా సేవా సమితి కార్యకర్తలు మాధవి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను నిర్వహించారు.ఈ వేడుకల్లో వందలాది మంది భక్తులు పాల్గొని పరశురాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి పారవశ్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న సోద



**పరకాల, ఏప్రిల్ 19, (ప్రజా జ్యోతి):** హనుమకొండ కాంగ్రెస్ పార్టీ టీపిసిసి ప్రధాన కార్యదర్శి మరియు రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కోకన్వీనర్ ఇ.వి శ్రీనివాస్ సోదరుడు సతీష్ కుమార్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , ఏ, రవీందర్ , షైన్ స్కూల్ అధినేత కుమార్ యాదవ్ , మాజీ కౌన్సిలర్ బండి సదానందం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మినీ కవితల పోటీలో సీతారాంపురం యువ కవికి ప్రోత్సాహక బహుమతి



**పరకాల ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** తెలంగాణా సాహిత్య అకాడమీ సౌజన్యంతో, కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ జిల్లా 7వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయ మినీ కవితల పోటీలో పరకాల విలీన సీతారాంపురంకి చెందిన యువ కవి "అచ్చర పోరు"అను శీర్షికన వ్రాసిన కవిత ప్రోత్సాహక బహుమతిగా నిలిచింది.. ఆదివారం జనగామలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రముఖ యక్షగాన కళాకారులు "పద్మశ్రీ" గడ్డం సమ్మ య్య, తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలాచారి, ప్రముఖ కవి, కేంద్ర ప్రభుత్వ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. నందిని సిధారెడ్డి, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ స్మారక అవార్డు గ్రహీత నెల్లుట్ల రమాదేవి గారు మరియు సంస్థ నిర్వాహకులు తాటి హరీష్‌ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ,సన్నిహితులు,తోటి కవులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఏనుగల్లు శివారులో రోడ్డు ప్రమాదం.. వ్యక్తికి తీవ్ర గాయాలు



**పర్వతగిరి, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం ఏనుగల్లు శివారు మాల్యా తండ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల ప్రకారం, ఏనుగల్లు గ్రామానికి చెందిన ధోని సదయ్య (45) తన పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా, బైక్ అదుపు తప్పి మాల్యా తండ సమీపంలో కిందపడిపోయాడు.ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలు కాగా, అక్కడి స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నెక్కొండ అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, గాయపడిన సదయ్యకు ప్రథమ చికిత్స అందించారు. తదుపరి మెరుగైన చికిత్స కోసం అతన్ని వరంగల్ ఎం.జీ.ఎం ఆసుపత్రికి తరలించినట్లు 108 ఈఎంఎటి ఉపేందర్, పైలట్ శివాజీ తెలిపారు. ప్రస్తుతం సదయ్య ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాట్రపల్లి సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మాచారి



**రాయపర్తి ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కర్నే (మేర) సోమయ్య కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి వారికి 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్పు పలికారు.ఈ కార్యక్రమంలోగ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.చింతకుంట్ల సదానందం మాట్లాడుతూ మండల కేంద్రంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేసి దళితుల పక్షాన బలమైన గొంతుకై నిలుస్తున్నారని దళితుల సమస్యలపై పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న యువ నాయకునికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్, బిసి నాయకులు అనిల్, మధు మరియు దళిత సంఘ సీనియర్ నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ సంగం రాష్ట్ర నాయకులు లింగాల రామయ్య, సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య,ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, నాయకులు చింతకుంట్ల రాము, చింతకుంట్ల సాయి,లింగాల సాగర్, లింగాల సుశాంత్ ,కొలుగూరి శ్రీకాంత్, కొలుగూరి సుమన్, చింతకుంట్ల కృష్ణ, తుంగ పిండి శివ తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న చందుపట్ల కీర్తిరెడ్డి



**టేకుమట్ల ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** టేకుమట్ల మండలం పెద్దంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన కన్నూరి సృజన్యరాణి దశ దిన కార్యక్రమం లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి.వారివెంట మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,మాజీ బీజేవైఎం మండల అధ్యక్షుడు పంజాల కుమార్, బూతు అధ్యక్షుడు పల్లెల రమేష్ గౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కుల సర్వే నిపుణుల కమిటీకి ధన్యవాదాలు

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కన్నం సందీప్



**చెన్నారావుపేట ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి )** దేశ చరిత్రలోనే మొదటిసారిగా కుల గణన చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కన్నం సందీప్ అన్నారు. కుల గణన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి తుది నివేదిక సమర్పించిన కుల సర్వే నిపుణుల కమిటీకి, ప్రత్యేకంగా కమిటీ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె ఐలయ్య కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కుల గణన చేస్తామని మాటలకే పరిమితమై కాలయాపన చేసిందని, కానీ ప్రస్తుత ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సర్వేను విజయవంతంగా పూర్తి చేసిందని కొనియాడారు.జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు రాజకీయంగా, ఆర్థికంగా సముచిత వాటా కల్పించేందుకు ఈ కుల గణన ఎంతో దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని కన్నం సందీప్ పేర్కొన్నారు.తమ సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్న ప్రభుత్వానికి, నిపుణుల కమిటీకి ఎస్సీ సెల్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా భద్రకాళీ దేవస్థానంలో కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- ఏప్రిల్ 19 నుంచి 30 వరకు వైభవంగా ఉత్సవాలు – ధ్వజారోహణతో ప్రారంభం

**హనుమకొండ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)**

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా ప్రసిద్ధి చెందిన వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఏప్రిల్ 19 నుండి 30 వరకు జరగనున్న ఈ ఉత్సవాలకు ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం అనంతరం అర్చకులు ఉత్సవాంగీకార ప్రార్ధనలు నిర్వహించి శ్రీకారం చుట్టారు. గణపతి పూజ, పుణ్యహవాచనం, నాంది,



బ్రహ్మకూర్చహోమం, వాస్తుయాగం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాసం వంటి పూజా కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించబడ్డాయి. ఉదయం గణపతి సేవ, సాయంత్రం సుబ్రహ్మణ్య సేవతో అంకురార్పణ పూర్తయింది. ఈ ఉత్సవాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం నిర్మించిన జర్మన్ పెండాల్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ నిర్మాణానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి రూ.10 లక్షల విరాళం అందించారు. దేవాలయ ధర్మకర్తల మండలి కార్యాలయాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మధుసూదనాచారి, డా. గౌరిశంకర్, డా. వేములవాడ మదన్మోహన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వందలాది భక్తులు మేళతాళాలతో పాల్గొని అమ్మవారికి పట్టుచీరలు, పూజా సామగ్రి సమర్పించారు. సాయంత్రం సుబ్రహ్మణ్య సేవను ప్రముఖ న్యాయవాదులు మరియు భక్తుల సహకారంతో నిర్వహించారు. భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు, త్రాగు నీరు, మజ్జిగ, ఉచిత ప్రసాదం వంటి సౌకర్యాలు కల్పించారు. సోమవారం ఉదయం 11 గంటలకు ధ్వజారోహణంతో 10 రోజుల పాటు బ్రహ్మోత్సవాలు అధికారికంగా ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. భక్తులంతా పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృప పొందాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి రామాల సునీత విజ్ఞప్తి చేశారు.





# బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుని కుటుంబానికి ఆర్థిక సహాయం

- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అయిన మైస వెంకటేశం కూతురు మైస రాణి గారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20,000 రూపాయలు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం చేసినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎం పీ పీ జినుగు అనిమి రెడ్డి రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ దేవరుప్పుల మండల పార్టీ నాయకులు ఏలె సుందర్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ మండల పార్టీ నాయకులు చందు మల్లేష్, సుధం మహేందర్, కుంట రాంబాబు, ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత జంపి, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత రత్న అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం

- దళిత రత్న అవార్డు అందుకున్న కోండ్ర లింగుస్వామి



**తరిగొప్పుల (ప్రజాజ్యోతి ), ఏప్రిల్ 19:** తరిగొప్పుల మండలం పోతారం గ్రామానికి చెందిన కోండ్ర లింగుస్వామి దళిత రత్న అవార్డు అందుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, తెలంగాణలో దళిత వర్గాల అభ్యున్నతి, సామాజిక సేవ, ఉద్యమాల్లో విశేష కృషి చేసిన మాల మహానాడు రాష్ట్ర నాయకుడు కొండ్ర లింగుస్వామి (జానీ), అనుముల వీర, కళాకారుడు బైలిక మహేందర్‌లను చిల్కానగర్ మాల సంఘం ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు వీర, మహేందర్, జానీ మాట్లాడుతూ మాల సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు అందుకోవడానికి తోడ్పడిన దళిత సంఘ నాయకులు బిట్ల వెంకటేష్, మాస శేఖర్, నీరుడు అంజాన్ కుమార ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాల సంఘ అభివృద్ధికి ఎల్లప్పుడూ తమ సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస శేఖర్, మంచినీళ్ల శ్రీనివాస్, దేవి పురుషోత్తం, కొంగర రామచంద్రం, బెజ్జం రవి, పొడిశెట్టి కృష్ణ, కొమ్ము రాజశేఖర్, మాస దామోదర్, శ్రీనివాస్, పడిగం రాంనర్సయ్య, సాయి, అర్జున్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ఘన హిందూ సమ్మేళనం

- హిందుత్వమే భారతానికి బలం
- గడప లోపల కులం గడప దాటితో హిందువులం
- హిందూ సమ్మేళన అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్





**తరిగొప్పుల ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** తరిగొప్పుల మండల కేంద్రం శ్రీ రాజరాజేశ్వర కాన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వక్తలు రమేష్‌గిరి మహారాజ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భార్గవి కళ్యాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తున్న వేళ, దానికి ప్రధాన కారణం హిందుత్వమే అని పేర్కొన్నారు. హిందూ సంప్రదాయాలు, సంస్కృతి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలంటే ప్రతి ఒక్కరూ ఆచార వ్యవహారాలను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే హిందూ సమ్మేళనం అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్ వాసు మాట్లాడుతూ, దేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం. హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమగ్రంగా దేశాన్ని తిరిగి విశ్వగురువుగా నిలపాలంటే హిందువుల ఐక్యత ఎంతో అవసరం. హిందూ ఐక్యతే దేశ శక్తి, సంస్కృతి పరిరక్షణే మన బాధ్యత" అని హైలెట్ చేశారు. ఇదే సందర్భంగా ప్రముఖ వక్తలు రమేష్‌గిరి మహారాజ్, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, భార్గవి కళ్యాణిని శాలువాలతో సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. హిందూ సమాజంలో గౌరవభావం, ఏకత్వం, స్వధర్మం పట్ల అంకితభావం, సేవాగుణం వంటి విలువలను పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు. హిందూ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది ఈ కార్యక్రమం లో హిందువులు పెద్ద సంఖ్యలో హాజరు అయ్యారు.

# నేడు రైతు భరోసా పై ముఖ్యమంత్రి లైవ్ టెలికాస్ట్

- రైతు వేదికల్లో టీవీల ఏర్పాటు
- సీఎం సందేశాన్ని రైతులు వీక్షించండి.. ఏవో రజిత

**నల్లబెల్లి, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా, యాసంగి (2025-26) సీజన్‌కు సంబంధించి రెండో విడత రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని వీక్షించేందుకు మండల రైతాంగం సిద్ధం కావాలని మండల వ్యవసాయ అధికారి (ఏవో) రజిత బన్న ఒక ప్రకటనలో కోరారు. నేడు భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులను జమ చేయడంతో పాటు, బహిరంగ సభ ద్వారా రాష్ట్ర రైతులకు అమూల్యమైన సందేశాన్ని అందించనున్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని మండలంలోని రైతులందరికీ చేరువ చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. నల్లబెల్లి, మేడేపల్లి, నారక్కపేట రైతు వేదికలలో సాయంత్రం 4:00 గంటలకు. రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన టీవీ యూనిట్ల ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ చేయూత భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు, మహిళా రైతులు రైతు సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల వ్యవసాయ అధికారి రజిత బన్న కోరారు.



# తెలంగాణ ఉద్యమకారుడు కుమార స్వామి మృతి పార్టీకి తీరని లోటు



- -మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మున్సిపాలిటీ సర్వపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు మాజీ గ్రంథాల సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి గుండెపోటుతో మృతిచెందిగా వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి, మీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ పార్టీ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎంపీపీ తక్కలపల్లి రవీందర్రావు,జిల్లా నాయకులు,మాజీ ఎంపీపీ, నల్ల మనోహర్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు, నాగలి వెంకట్ నారాయణ గౌడ్ డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి, రావుల సతీష్ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు, యువరాజ్ కౌన్సిలర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్లు,పట్టణ పార్టీ ముఖ్య నాయకులు,వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన పాత్రికేయులు



**మల్హర్, ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** మండల కేంద్రమైన తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆమె మృతి పట్ల మండల పాత్రికేయులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి ఆదివారం జరిగిన పదకొండవ రోజు దశదిన కర్మ కార్యక్రమానికి మండలంలోని పలువురు పాత్రికేయులు హాజరై కార్యదర్శి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చింతల కుమార్ యాదవ్, ముడితనపెల్లి ప్రభాకర్, చొప్పరి రాజయ్య, చొప్పరి రాజు, రావుల ఆంజనేయులు తో పాటు ఆర్టీఐ మల్హర్ మండల సభ్యులు బండి సుధాకర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా గోపాల్ దాస్ ఉపేందర్



**లింగాల గణపురం, ఏప్రిల్ ,19 (ప్రజాజ్యోతి)** మండలంలోని కుందారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు యువ నాయకుడు గోపాల్ దాస్ ఉపేందర్ ను లింగాల గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా ప్రకటించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ మండల అధికార ప్రతినిధి గా అవకాశం కల్పించిన నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు తమ ఎన్నికకు సహకరించి బిఆర్ఎస్ పార్టీ సీనియర్, యువజన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో సీఎం ప్రసంగం లైవ్

- వీక్షించాలని విజ్ఞప్తి చేసిన వ్యవసాయ అధికారి




**ఖానాపురం/ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా సోమవారం భూపాల పల్లి జిల్లా నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వనున్నారు. యాసంగి 2025–26 రెండవ విడత రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం, సీఎం ప్రసంగం కోసం ఖానాపురం మండలంలోని అశోక్ నగర్, బుధరావుపేట రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభం కానున్న ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏవో శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ



**ఖిలా వరంగల్ ఏప్రిల్ 19ప్రజా జ్యోతి** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 33 వ డివిజన్ పెరకవాడలో ప్రతాపరుద్ర ఫంక్షన్ హాల్ లో ఈరోజు జరిగినటువంటి ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం (పురగిరి క్షత్రియ) ఆధ్వర్యంలో పెరిక కులస్తులందరూ పాల్గొనాలని బ్రహ్మోత్సవ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ వద్దే రవీందర్ కోరారు ఈ సమావేశంలో దిడ్డి నరేందర్ అధ్యక్షతన ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే పాయల శంకర్ వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు ఈ సంవత్సరం కూడా పెరిక కుల కుటుంబ సభ్యులందరూ ఒకే కుటుంబముగా కలిసి వచ్చి అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయాలని దిడ్డి నరేందర్ మాట్లాడుతూ భద్రకాళీ ఆలయంలో జరుగు అమ్మవారు ఉత్సవాలకు వెనుక కులస్తులందరూ రాష్ట్ర ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సభ్యులందరూ రాజకీయాలను గ్రూపులను విస్మరించి అందరిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షుడు అచ్చ వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శి చింతం యాదగిరి చింతం లక్ష్మీనారాయణ బొలుగొడ్డు శ్రీనివాస్ 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి మాజి కార్పొరేటర్ దిడ్డి నాగరాజు నాయకులు పోతరాజు రాజేశ్వరరావు, ఎర్ర రామారావు, శ్రీరామ్ వీరయ్య, బిల్ల రాజు, వక్కల రాజు, నలివెల రవి, తదితరులు శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు

# అనారోగ్యంతో మరణించిన హర్జ నాయక్ కుటుంబానికి చేయూత

- 50 కిలోల బియ్యం పంపిణీ చేసిన హనుమాన్ యూత్ అసోసియేషన్



**చెన్నారావుపేట ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన జాటోతు హర్జ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చారు.ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన యువజన సంఘం ప్రతినిధులు, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం సంఘం తరపున 50 కిలోల బియ్యాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబ సభ్యులు జాటోతు జామున, యాకుబ్, సునీత, తేజ, తన్వేష్, టేకుల స్వామి, అన్నరాజు, కోరే రమేష్, ఉప్పరి నిహాంత్, విక్రమ్,రమేష్, రజనీకాంత్, విద్యాసాగర్, శ్రీకాంత్, సంతోష్, రవికుమార్,స్వామి, యాకయ్య, కృష్ణ, రాజు, రమేష్, రాజు, రవి, లోహిత్, రవికుమార్,రుత్విక్, బన్నీ, కార్తీక్, మల్లయ్య, స్వామి, రాములు, కనుకయ్య, అశోక్, పవన్ పాల్గొన్నారు.

# చర్చి అభివృధి కి 10లక్షల నిధులు మంజూరు



**ఏటూరునాగారం, ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** ఏటూరునాగారం మండలంలోని ఆకులవారిఘణపురం గ్రామంలో లివింగ్ గాడ్ చర్చ్ అభివృద్ధికి మంత్రి సీతక్క గారి చొరవతో రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చర్చ్ అభివృద్ధి పనులను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. పాస్టర్ సామెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పోస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లేష్ మాట్లాడుతూ, గ్రామ గ్రామాన చర్చిల అభివృద్ధికి మంత్రి సీతక్క కృషి చేస్తున్నారని, ఆమె సేవలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. చర్చ్ వసతుల కోసం గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నామని, మంత్రి చొరవతో నిధులు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, చర్చిల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, వావిలాల పెద్ద ఎల్లయ్య, టి. కుమారస్వామి, వావిలాల సంబశివరావు, చెన్నేం ఎల్లయ్యతో పాటు పలువురు పోస్టర్స్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను అమలు చేయాలి

- టియూఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్
- ఉద్యమ కారుల రాష్ట్ర సదస్సు కు తరలివెల్లిన ఉద్యమకారులు



**మల్హర్, ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి, న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తార్నాకలో జరిగిన రాష్ట్రస్థాయి సదస్సుకు భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం నుండి ఉద్యమకారులు భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక కమిటీ వేసి ప్రతి ఉద్యమకారుడిని గుర్తించాలన్నారు. జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ చూపి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మండల అధ్యక్షులు బూడిద సతీష్, రాజు, చాంద్ పాష, కోట నవీన్, ఆకుల సదానందం, కోండ్ర సారయ్య, చిన్న గట్టయ్య, ఉద్యమకారులు దుబాసి పార్వతి, జునగరి పద్మ, గడ్డం సమ్మక్క, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య



**మల్హర్, ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సోమవారం మేడిగడ్డ, కాళేశ్వరం ప్రాజెక్టుల సందర్శనతో పాటు కాటారం మండలంలోని నస్తూరిపల్లిలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మల్హర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఇప్ప మొండయ్యలు ఆదివారం పిలుపునిచ్చారు. కొయ్యూరు లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రెండో విడత రైతు భరోసా నిధులను విడుదల చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ చారిత్రాత్మక పర్యటనకు మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, సర్పంచులు కొండ రాజమ్మ, జంగిడి శ్రీనివాస్, బండి స్వామి, బండారి నర్సింగం, గడ్డం క్రాంతి, మేకల రాజయ్య, చంద్రగిరి సంపత్, జోత్స్న సరీన్ రావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్గ సామాజిక జమిలి పోరాటాల స్వప్నికుడు కామ్రేడ్ ఎండి గౌస్

- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**రాయపర్తి ఏప్రిల్ 19 ప్రజాజ్యోతి**మనువాద దోపిడి పాలకులకు వ్యతిరేకంగా వర్గ సామాజిక జెమిని పోరాటాలే ప్రత్యామ్నాయమని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆదివారం అమరజీవి మహమ్మద్ గౌస్ 5వ వర్ధంతి ఆయన స్వగ్రామం కొత్తూరు లోని స్థూపం వద్ద పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ వరంగల్ డివిజన్ కార్యదర్శి మంద రవి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గాధగోని రవి మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజంలో అంతరాలు హెచ్చు స్థాయికి వచ్చాయని ఎంత శ్రమించినా మెజారిటీ ప్రజానీకానికి కనీస అవసరాలు తీరటం గగనంగా మారిందని ఈ క్రమంలో ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకతను చీల్చడానికి దోపిడి పాలకులు కులం మతం ప్రాంతం పేరుతో రాజ్యాంగాన్ని సైతం నీరుగార్చి రాజకీయాలు చేస్తున్నారని తద్వారా సంపదను పెట్టుబడిదారులకు కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టి తమ స్వార్ధ ప్రయోజనాలను అధికారాన్ని కాపాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ క్రమంలో సామాజికంగా ఆర్థికంగా దోపిడికి గురవుతున్న ప్రజలందరినీ కూడగట్టి వర్గ సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సిన బాధ్యత కేవలం కమ్యూనిస్టులపైనే ఉందన్నారు. అమరజీవి కామ్రేడ్ గౌస్ జీవితాంతం అనేక కష్టనష్టాలను ఎదుర్కొని సామాజిక వర్గ జమిలి పోరాటాల కృషికి ప్రయత్నించారని ఆ దిశలో ప్రతి కార్యకర్త అహర్నిశలు పని చేయాలని అదే అమరజీవులకు ఇచ్చే ఘనమైన నివాళి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఎన్ రెడ్డి హంసా రెడ్డి కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూ రావు కనకం సంధ్య కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున మాస్ సావిత్రి జిల్లా నాయకులు మహమ్మద్ రాజా సాహెబ్ కొత్తకొండ రాజమౌళి రాయపర్తి మండల కార్యదర్శి గుగులోత్ అరుణ్ నాయక్ స్థానిక సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ మంద బాబు ఉడుత గణేష్ సుజాత నాగేశ్వరరావు సుబ్బారావు నాలం రవి నారాయణ లతోపాటు అమరజీవి కామ్రేడ్ గౌస్ గారి సతీమణి గౌసియా కూతురు కుటుంబ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతు అరిగోస.. సర్కారుది మౌనరాగమే!

- కొనుగోళ్లు లేక విలవిల.. ప్రకృతి వైపరీత్యాలతో కుదేలు
- తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలి: బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ డిమాండ్



**చెన్నారావుపేట ఏప్రిల్ 19( ప్రజా జ్యోతి )** మొక్కజొన్న పండించిన రైతుకు కష్టాలు తప్పడం లేదు అటు ప్రకృతి కన్నెర్ర చేయడం, ఇటు ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియలో తాత్సార్యం చేయడంతో అన్నదాతలు అల్లాడిపోతున్నారని బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

### ››› మాటలకే పరిమితమైన సర్కార్

పగలు ఎండలో చెమట చిందించి, రాత్రి అప్పుల భారంతో నిద్రలేకుండా గడుపుతున్న రైతుకు ప్రభుత్వం అండగా నిలవడంలో విఫలమైందని రాజేష్ విమర్శించారు.పంట పండితే గిట్టుబాటు ధర లేదు.. పండకపోతే ఆదాయం లేదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిని రైతులు నష్టాల్లో కూరుకుపోతుంటే, సర్కార్ మాత్రం కేవలం మాటలకే పరిమితమవుతోంది అని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ముందు వంగి దండాలు పెట్టిన నాయకులు, ఇప్పుడు వారి కష్టాలను చూసే ధైర్యం కూడా చేయడం లేదని ఎద్దేవా చేశారు.

### ››› ప్రజాపాలన అంటే ఇదేనా?

మొక్కజొన్న రైతు నష్టాల్లో మునిగిపోతుంటే ప్రభుత్వం ఎందుకు మౌనం పాటిస్తోందని ఆయన ప్రశ్నించారు. రైతు బతికితేనే దేశం, ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని, కానీ ప్రస్తుత పరిస్థితులు రైతును ఆత్మహత్యల దిశగా నెట్టేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అభివృద్ధి శూన్యమని, రైతులకు కనీస గౌరవం దక్కడం లేదని దుయ్యబట్టారు.రైతుల పక్షాన అమ్మ రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంటనే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి మొక్కజొన్న సేకరణను వేగవంతం చేయాలి.నిలిచిపోయిన రైతు భరోసా నిధులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలి.ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న పంటలకు తక్షణమే సర్వే నిర్వహించి, నష్టపరిహారం చెల్లించాలి. ఇక మాటలు చాలు.. చర్యలు కావాలి. రైతు కష్టానికి న్యాయం జరగకపోతే, మొక్కజొన్న రైతులంతా ఏకమై గర్జిస్తారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే రైతులతో కలిసి భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతాం అని రాజేష్ హెచ్చరించారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని కార్మికులుగా గుర్తించాలి

- తక్కువ వేతనాలు, చట్టపరమైన హక్కుల లేమిపై ఆందోళన
- కార్మిక చట్టాల అమలుకు ఏఐటీయూసీ ఉద్యమానికి సిద్ధం



**నల్లబెల్లి, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి ):**తెలంగాణ రాష్ట్రంలోని వేలాది గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని తక్షణమే కార్మికులుగా గుర్తించి, వారికి చట్టపరమైన హక్కులు కల్పించాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి అధ్యక్షతన గ్రామ పంచాయతీ సిబ్బంది ఏఐటీయూసీలో చేరిక సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మునీశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, మినిమం వేతనాలు ఇవ్వకుండా కేవలం గౌరవ వేతనం పేరుతో పని చేయించడం దారుణమన్నారు. వారికి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సదుపాయాలు కల్పించకపోవడంతో పాటు ఎలాంటి చట్టపరమైన రక్షణలు లేకపోవడం బాధాకరమన్నారు.గ్రామపంచాయతీ సిబ్బందిని కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలను వర్తింపజేయించేందుకు అవసరమైన ఉద్యమ కార్యాచరణను ఏఐటీయూసీ చేపడుతుందని తెలిపారు. పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ప్రతినిధుల ద్వారా సిబ్బంది సమస్యలను తెలియజేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. ఈ సమావేశంలో 70 మంది గ్రామపంచాయతీ సిబ్బంది ఏఐటీయూసీలో చేరగా, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని చింతకింది కుమారస్వామి హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ చీకటి ప్రకాష్, బట్టు సాంబయ్య, పరికి కోర్నేల్, పరికి రత్నం మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిలో 99 శాతం ఎస్సీ వర్గానికి చెందిన వారే ఉన్నారని, వారి సమస్యల పరిష్కారానికి సంఘీభావం తెలుపుతామని పేర్కొన్నారు. సమావేశంలో మండల కమిటీని కూడా ఎంపిక చేశారు.గౌరవ అధ్యక్షుడిగా జన్ను సుదర్శన్, అధ్యక్షుడిగా శనిగరం చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా మామిడిపెల్లి సంపత్, ఉపాధ్యక్షులుగా అంబి రాజు, పాశం యశోద, ముత్యాల రమా, కార్యదర్శులుగా కనకం రాజు, జాటోతు మోహన్ సింగ్, దండెం రాజ్‌కుమార్, కొత్తపల్లి సదానందం, సహాయ కార్యదర్శులుగా డి. పరన్ సింగ్, గజ్జి స్వప్న, కోశాధికారిగా మామిడి పెల్లి రవి, సభ్యులుగా మాట్ల సునిత, కారం శ్రీకాంత్, బూసార అప్పయ్య, కనకం కోర్నేలు, చింతక కరుణలను ఎంపిక చేశారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి రైతులు నష్టపోవద్దు

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించుకోవాలి
- తాలు ,మట్టి పెళ్ళలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలి
- 41 కిలోల కు ఒక బస్తా చొప్పున కాంటాలు పెట్టాలి
- పని ప్రదేశంలో వసతులు కల్పించాలి
- హార్వెస్టర్ ఆర్పిఎం 18 నుంచి 20 లోపు ఉండేలా చూసుకుంటే నాణ్యమైన ధాన్యం విక్రయించుకోవచ్చు
- ఇల్లంద వ్యవసాయ మార్కెట్ ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి

**రాయపర్తి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి:**మండలంలోని రైతులు దళారులకు తాము ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధరను పొందాలని ఇల్లంత వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మహబూబ్నగర్ బంధన పెల్లి కొత్తూరు ఏకే తండా సూర్య తండా పేరుకవేడు కొండాపురం, గట్టికల్లు ఊకళ్ళు సన్నూరు వెంకటేశ్వర పెల్లి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించుకోవాలని అన్నారు. చేసిన ధాన్యాన్ని మాత్రమే అమ్ముకోవాలని లేని తీరుకు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు.బస్తాక్కు 41 కేజీలు మాత్రమే కాంటాలు పెట్టాలన్నారు. తాళ్లు తరుగు పేరు మీద ఎక్కువ తీయవద్దని తెలిపారు. రైతులను ఇబ్బంది పెడితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వరి కోతలు చేసేటప్పుడే హార్వెస్టర్ ఆర్పీఎంను 18 నుంచి 20,000 లోపు పెడితే ఎలాంటి నష్టం జరగదని శుభ్రమైన ధాన్యాలు తీసుకురావడం జరుగుతుందని అన్నారు. పని ప్రదేశంలో నీడ తాగునీరు వసతి ఏర్పాటు చేయాలని కోరారు. కాంటాలు ఉదయం సాయంత్రమే నిర్వహించుకోవాలని దినితో రైతులు వడదెబ్బ నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది వివిధ గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

